

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం, 26 జూన్ 2025

8 పేజీలు


## ప్రాథమిక హక్కులు అణచివేయటమే లక్ష్యంగా ఎమర్జెన్సీ

**- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక డిసిఎంఎస్ కన్వెన్షన్ హాలులో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో జరిగిన "చీకటి అధ్యాయానికి 50 సంవత్సరాలు సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి వై.సత్యకుమార్‌ని శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్‌తో కలిసి ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు పుష్ప గుచ్చం తో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్‌మాట్లాడుతూదేశంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అపహాస్యం చేసి,పౌరుల ప్రాథమిక హక్కులను అణచివేయటమే లక్ష్యంగా ఆనాడు దేశంలో ఎమర్జెన్సీ విధించారు.

- తరువాయి 2లో..

## బాధిత కుటుంబానికి ఎల్‌ఓసి అందజేసిన మంత్రి పార్ధసారధి

**- మెరుగైన వైద్యం కోసం రూ.2 లక్షల సిఎం సహాయ నిధి మంజూరు**



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** ఆపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ, నమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్ధసారథి అన్నారు. ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం గ్రామానికి చెందిన కె,వెంకటసుబ్బమ్మ కుటుంబానికి రూ,2లక్ష ,ఎల్,ఓ,సి, పత్రాన్ని అందించిన మంత్రి కొలుసు పార్ధసారధి, వెంకటసుబ్బమ్మ, కుటుంబ సభ్యులు తాము అనారోగ్యంతో ఆర్ధికంగా బాధ పడుతున్నామని, గుంటూరులో ఒక ప్రవేటు హాస్పటల్లో చికిత్స పొందుతున్నారని వారి మెరుగైన చికిత్స కోసం ఆర్ధిక సహాయం కోసం వారి కుటుంబ సభ్యులు ఉదయం మంత్రి కొలుసు పార్ధసారధి దృష్టికి తీసుకు వచ్చారు. కేవలం 1గంటలో బుధవారం మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కుటుంబానికి 2లక్షల రూపాయల

- తరువాయి 2లో..

## ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నాగరాణి

**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం పీపీ రోడ్డులోని ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్స్‌లో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బుధవారం తనిఖీ చేశారు. గోడౌన్‌కు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ప్రతి మూడు నెలలకి ఒకసారి ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్ క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపడం జరుగుతుందని తెలిపారు. ఈవీఎం గోడౌను వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంలో డిఆర్‌ఓ మొగిలి వెంకటేశ్వర్లు,జిల్లా ఫైర్ ఆఫీసర్ బి.శ్రీనివాసరావు,ఎలక్షన్ సెక్షన్ ఇంచార్జి



సూపరింటెండెంట్ మరాపు సన్యాసిరావు, టిడిపి ప్రతినిధి మరపట్ల శ్యాంబాబు, జనసేన ప్రతినిధి బి.జయ శివ, తదితరులు ఉన్నారు.

## నేడు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ర్యాలీలు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నివారణ అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా జిల్లా కేంద్రంలోని ఏలూరుతో పాటు ప్రతి మండలంలో ఈనెల26వ తేదీన అవగాహన ర్యాలీ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సంబంధితఅధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి జిల్లా ఎస్పీ కె.పి,ఎస్.కిషోర్‌తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు ఎంపీడీవోలు, తహసిల్దార్‌లతో మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా నివారణ అవగాహన ర్యాలీ, సమావేశాలు నిర్వహణ ఏర్పాట్లపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ప్రధాన కేంద్రమైన ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఈనెల

- తరువాయి 2లో..

## పెళ్లికి ఒప్పుకోలేదని వివాహిత గొంతు కోసిన యువకుడు

**- పరారీలో నిందితుడు హేమంత్**





**భీమవరం,మేజర్‌న్యూస్ :** పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో బుధవారం సంచలన ఘటన చోటు చేసుకుంది. ప్రేమను అంగీకరించలేదన్న ఆవేశంతో ఓ యువకుడు తన సహొద్యోగినిపై బ్లేడ్‌తో దాడి చేసి గొంతు కోసిన ఘటన కలకలం రేపుతోంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం,పట్టణంలోని అయ్యప్ప ఏజెన్సీలో పనిచేస్తున్న పోలిశెట్టి హేమంత్ అనే28ఏళ్ల యువకుడు, అదే ఏజెన్సీలో పనిచేస్తున్న 30 సంవత్సరాల వయస్సు గల మామిడి సూర్య నాగమణితో కొంతకాలంగా పరిచయంలో ఉన్నాడు. బుధవారం మధ్యాహ్నం సమయంలో నాగమణి ఇంట్లోనే ఆమెపై హేమంత్ బ్లేడ్‌తో దాడి చేసి గొంతు,చెవి,చేతి భాగంలో తీవ్రంగా గాయపర్చాడు. గాయపడిన ఆమెను స్థానికులు భీమవరం ప్రభుత్వా సుపత్రికి తరలించగా ఆమెకు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతానికి ఆమె పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. వీరిద్దరూ వివాహితులే నాగమణి తన భర్తతో విడాకులకు దరఖాస్తు చేసుకుంది, హేమంత్ ఇటీవలే వివాహం చేసుకున్నాడు. అయితే హేమంత్ తన భార్యను వదిలి వేసి నాగమణిని

- తరువాయి 2లో..

## అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు హైటెక్ వాహనాలు

**- డ్రోన్లు సహాయంతో రహదారి ప్రమాదాల నివారణ : జిల్లా ఎస్పీ**




**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పర్యవేక్షించి, ఉక్కుపాదం మోపేందుకు ఆధునికసాంకేతికతను వినియోగిస్తూ విస్తృత చర్యలు చేపడుతున్న జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ పేర్కొన్నారు. పోలీస్ వ్యవస్థను మరింత వేగవంతం చేయడం లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రంగా పలుకీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత,రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు,డయల్ 112 సేవ,ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కొరకు మరింత సమర్ధవంతమైన వినియోగం కోసం జిల్లాకు ప్రత్యేకంగా ద్విచక్ర వాహనాలు (హైటెక్ బైకులు) కేటాయించబడ్డాయి. బుధవారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అధికారులకు అప్పగించారు. జిల్లా ఎస్పీ ద్విచక్ర వాహనం నడిపించి ర్యాలీగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి అమీనాపేట గవర్నమెంట్ హాస్పిటల్ ఫైర్ స్టేషన్ జిల్లా పరిషత్ ఆఫీసు,ఇండోర్ స్టేడియం మీదుగా జిల్లా పోలీస్ కార్యాలయంకు చేరుకున్నారు. డయల్ 112 సేవల్లో వేగవంతమైన స్పందన అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 112 ద్వారా సమాచారం ఇచ్చిన నిమిషాల వ్యవధి లోనే సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు సహాయం అందించడంలో పోలీస్ సిబ్బంది ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. డ్రోన్ పర్యవేక్షణ ద్వారా ట్రాఫిక్ నియంత్రణ

- తరువాయి 2లో..

# వేగవంతంగా సోలార్ ప్యానల్ యూనిట్లు రిజిస్ట్రేషన్లు ,స్థాపన

**- దరఖాస్తులను 10 రోజుల్లోపుగా అమలు చేసి, 72 గంటల్లోగా రుణాలు మంజూరు**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో పియం సూర్య ఘర్ కింద సోలార్ ప్యానల్ యూనిట్లు రిజిస్ట్రేషన్లు, స్థాపన ప్రక్రియను వేగవంతం చేసి మంచి ప్రగతిని సాధించాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం అమలులో భాగంగా సోలార్ రూఫ్ టాఫ్ యూనిట్ల రిజిస్ట్రేషన్లు,స్థాపన ప్రగతిని విద్యుత్తు శాఖ అధికారులు,బ్యాంకర్లు,సోలార్ కంపెనీలు ప్రతినిధులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమావేశం నిర్వహించారు. జిల్లాలో 5 లక్షలు కుటుంబాలు ఉండగా ఇప్పటికీ కనీసం 1లక్ష ధరఖాస్తులు రావాలని,70 వేలు లక్ష్యం కాగా ఇంతవరకు 52 వేలు ధరఖాస్తులు అందాయన్నారు. లక్ష్యసాధన కోసం రోజుకి వెయ్యి ధరఖాస్తులు చేసినా నెలకు 30 వేలు ధరఖాస్తులు వచ్చేవన్నారు. వెనుకబడి ఉండుటకు కారణాలను కలెక్టర్ సమీక్షించారు.సిబ్బంది ఎంత మంది ఉన్నారని,రోజుకి ఎన్ని ఇండ్లు తిరుగుతున్నారని,ఎన్ని ధరఖాస్తులు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.ఈ రోజు వరకు వచ్చిన ధరఖాస్తులు మండలాలు వారీగా సమీక్షించి,లోటుగా ఉన్నచోట జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి దిశానిర్దేశం చేశారు. జిల్లాలో ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం జిల్లాలో మంచి లక్ష్యాలను సాధించాలన్నారు.స్వయంగా విద్యుత్తు ఉత్పత్తి చేసుకునేందుకు, ఆదాకోసం సోలార్ ప్లాంటు ఏర్పాటు చేసుకున్నామని లబ్ధిదారులు సంతోషంగా చెప్పేలా ఉండాలన్నారు.

బ్యాంకు రుణం మంజూరులో ఏటువంటి జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి,72 గంటల్లోగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. సోలార్ యూనిట్ల స్థాపన వల్ల కలిగే ప్రయోజనాలను విస్తృత స్థాయిలో ప్రజలలో అవగాహన కల్పించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో ప్రధానమంత్రిసూర్యఘర్ యోజనపథకం విజయ వంతం అయ్యేందుకు అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు.ఈ సమావేశంలో విద్యుత్తుశాఖ సూపర్డెంటు ఇంజనీరు పి.సాల్మన్ రాజు,లీడ్‌బ్యాంకు మేనేజరు డి.నీలాద్రి,ఇఇ ఏ.రాధాకృష్ణ, డిఇ,నోడల్ అధికారి ఏ.రమాదేవి, బ్యాంకర్లు, వివిధ మండలాలు విద్యుత్తు శాఖ అధికారులు, సోలార్ వివిధకంపెనీలు ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ ఆధ్వర్యంలో సేవా మహోత్సవం



ఏలూరు,మేజర్‌న్యూస్ : లయన్స్ జిల్లా 316జి ఆధ్వర్యంలో ఏలూరు గ్రీన్ సిటీలో ఉన్న లయన్స్ జిల్లా కార్యాలయంలో బుధవారం సేవా మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా గవర్నర్ కాకరాల వేణుబాబు ప్రారంభించి మాట్లాడుతూ 108 సంవత్సరాల చరిత్ర కలిగిన లయనిజం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అనేక రూపాలలో పేదవారికి సేవలు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రూ 3లక్షల50వేలు విలువ కలిగిన ఐటమ్స్ ను 10వ తరగతి పేద విద్యార్థులు 10మందికి సైకిళ్లను ఇవ్వటం,శిక్షణ ఇవ్వటంతో పాటు 35 కుట్టుమిషన్లు ను పేద మహిళలకు అందించటం, 10మంది పేద విద్యార్థులకు రూ.5వేలు చొప్పున అందించటం జరిగింది. జిల్లా నాయకులు సిహెచ్. రామ్మోహనరావు,సిహెచ్ అవినాష్ రాజు,గవర్నర్ కాకరాల వేణుబాబు సహకారంతో డిస్ట్రిక్ట్ సర్వీస్ ఫండ్‌తో ఈ సేవా కార్యక్రమంను చేయటం జరిగింది.ఈకార్యక్రమంలో జిల్లా గవర్నర్ ఎలక్ట్ ఎన్.వి.వి.ఎస్. పాపారావు నాయుడు,మొదటి ఉప గవర్నర్ ఎలక్ట్ డాక్టర్ డి.సుబ్బారావు, పూర్వపు జిల్లా గవర్నర్లు పి.సుభాష్ బాబు,ఎం.శ్రీరామ్ సురేష్,డాక్టర్ పి. విజయభాస్కర్ రెడ్డి,కొత్తపల్లి రవికుమార్,ఈపూరి సత్యనారాయణ,వేమా కోటేశ్వరరావు,సిహెచ్ కృష్ణంరాజు, వి.మురళీమోహనరావు, కె.వి.కిషోర్ కుమార్,జిల్లా నాయకులు ఎం.శ్రీహరి,వి.రామారావు, ఎల్.వెంకటేశ్వర రావు,పుట్టా విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీకి పిల్లి విద్యార్థిని రత్నశ్రీకి అర్హత



**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :**పొలమూరు విద్యార్థికి ఒంగోలు ట్రిపుల్ ఐటీకి అర్హత పొలమూరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి పదవ తరగతిలో 568 మార్కులతో ద్వితీయ స్థానం పొందిన పిల్లి రత్నశ్రీ ఒంగోలు ట్రిపుల్ ఐటీకి సెలెక్ట్ అయినట్లు స్థానిక సమతా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు తాడిపర్తి సంపత్ రావు తెలిపారు, ఈ సందర్భంగా రత్నశ్రీ ని అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, పిల్లల ఉన్నతి కోసం శ్రమిస్తున్న రత్నశ్రీ తల్లిదండ్రులను ప్రశంసించారు.

## జెడ్‌పి చైర్ పర్సన్‌తో ఆర్టీసీ అధికారి షేక్ షబ్నం భేటీ



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏపీఎస్‌ఆర్టీసీ ప్రజా రవాణా శాఖ అధికారి షేక్ షబ్నం బుధవారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ ను క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఘంటా పద్మ శ్రీ ప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు.

# ప.గో.జిల్లా కలెక్టర్ నాగరాణిని రోల్ మోడల్‌గా తీసుకోవాలి

**- సెంట్రల్ టీబీ డివిజన్ అడిషనల్ హెల్త్ సెక్రటరీ**

**- 25 మంది టీబి రోగులను దత్తత తీసుకున్నందుకు ప్రశంసలు**

**భీమవరం,మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి టిబి ముక్త భారత్ అభియాన్ ప్రచార కార్యక్రమంలో భాగంగా సెంట్రల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా టీబీ డివిజన్ హెల్త్ అడిషనల్ సెక్రటరీ జిల్లా కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జి.గీతాబాయి, జిల్లా టిబి, లెప్రసి మరియు ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ కె.రవికుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్ ప్రచార కార్యక్రమంలో భాగంగా 60 సంవత్సరాల పైబడిన వారు, షుగర్ పేషెంట్స్,రోగానిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు, ఆల్కహాల్ తీసుకునేవారు, స్మోకర్స్, గతంలో టీబీ వ్యాధి బారిన పడినవారు, టిబీ వ్యాది గ్రాస్తుల ఇళ్లలో వున్నవారు వీరంతా పరీక్షలు చేయించుకోవడం జరుగుతుందన్నారు.700 మంది టీబి రోగులకు దాతల ద్వారా పౌష్టికాహారం అందించడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంలో జిల్లా



కలెక్టర్ చదలవాడ నాగరాణి 25 మంది టీబీ పేషెంట్లను దత్తత తీసుకొని పౌష్టికారం అందిస్తున్నానని అడిషనల్ హెల్త్ సెక్రటరీకి చెప్పడం జరిగింది. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని అభినందిస్తూ పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ ను రోల్ మోడల్ గా తీసుకోవాలని అడిషనల్ హెల్త్ సెక్రటరీ సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జి.గీతాబాయి, జిల్లా టిబి, లెప్రసి మరియు ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ కె.రవికుమార్ పాల్గొన్నారు.

## ప్రాథమిక హక్కులు అణచివేయటమే లక్ష్యంగా ఎమర్జెన్సీ

**మొదటిపేజి తరువాయి**

అటువంటి చీకటిరోజులు ప్రజాస్వామ్యంలో మరోసారి పునరావృతం కాకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంబికా క్రిష్ణ, ఈడ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌ఓసి అందజేసిన మంత్రి పార్థసారథి

**మొదటిపేజి తరువాయి**

ఎల్,వో,సి మంజూరు పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈసందర్భంగా ఎల్,ఓ,సిని మంజూరుచేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి,కె, వెంకట సుబ్బమ్మ,బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాలను దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని కృతజ్ఞతను తెలిపారు.

## నేడు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ర్యాలీలు

**మొదటిపేజి తరువాయి**

26వ తేదీ గురువారం సాయంత్రం కచ్చితంగా 4.30గంటల నుంచి మానవ హారం, ర్యాలీ నిర్వహించేల ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం 3 గంటల నుంచే అందర్నీ సన్నద్ధం చేయాలన్నారు. ర్యాలీ అనంతరం సిఆర్‌రెడ్డి డిగ్రీకళాశాలలో కానీ, గోదావరి సమావేశంలో కానీ సమావేశం నిర్వహించబడుతుందన్నారు.ఈ సందర్భంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నివారణకు కృషి చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందించబడతాయన్నారు. అదేవిధంగా జిల్లాలోని ప్రతిమండలంలో ర్యాలీ,అవగాహన సమా వేశాలు రెవెన్యూ పోలీస్ సమన్వయంతో ఎంపీడీవోలు నిర్వహించాలన్నారు. వాతావరణ పరిస్థితులు అను గుణంగా ఈ కార్యక్రమానికి ప్రత్యాన్మయఏర్పాట్లు కూడా చేసుకోవాలన్నారుఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పోలీస్ ,ఎక్సైజ్ ,ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. సమావేశంలో స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, విద్యార్థులు, ఈ విషయంలో గణనీయమైన కృషి చేసిన వ్యక్తులను కూడామాట్లాడటానికి అనుమతించాలన్నారు. కార్యక్రమం నిర్వహణపై జిల్లాఎస్పీ కె.పి.ఎస్.కిషోర్ పలు సూచనలు చేశారు.

## పెళ్లికి ఒప్పుకోలేదని వివాహిత గొంతు కోసిన యువకుడు

**మొదటిపేజి తరువాయి**

పెళ్లి చేసుకుంటానని వెంటపడుతున్నాడు. పెళ్లికి ఒప్పుకోలేదన్న కోపంతోనే అతడుఈదాడికి పాల్పడ్డాడని పోలీసులు భావిస్తున్నారు.ఘటనఅనంతరంహేమంత్ పరారీలో ఉన్నాడు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు హైటెక్ వాహనాలు

**మొదటిపేజి తరువాయి**

కొరకు వేగనిరోధానికి,రహదారి ప్రమాదాల నివారణ కొరకు నిత్యం ద్వారా పర్యవేక్షిస్తూ ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే ప్రమాద స్థలాలకు చేరుకునే విధంగా ఈ వాహనాల వినియోగం ఉంటుందని పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు వద్ద,అసాంఘిక కార్యకలాపాల నివారణ కొరకు,రహదారి ప్రమాదాల నివారణ కొరకు ప్రత్యేకమైనటువంటి చర్యలు తీసుకుంటున్నట్లు, సంఘటన స్థలాలకు త్వరితగతిన చేరుకోవడం కోసం అందించబడిన ఈ ద్విచక్ర వాహనాలు పోలీసుల మొబిలిటీని మెరుగుపరచడంలో కీలకంగా నిలవనున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూరి చంద్రరావు, డిటిసి డిఎస్పి ప్రసాద్,ఏఆర్‌డిఎస్‌పి చంద్రశేఖర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు,ఏఆర్‌ఆర్‌ఐ పవన్ కుమార్,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హబీబ్ భాషా, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటీశ్వరరావు,హెడ్ కానిస్టేబుల్ శానం రమేష్ బాబు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు నిరోధించడానికి సమిష్టి కృషి




– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్న ప్రసాద్

**ఏలూరు,మేజర్‌న్యూస్** : రాష్ట్రం న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనం నందు నల్సా (చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్) స్కీం 2024,శాతి,ద్వాన్ కమిటీలు అనుసరించాల్సిన విధి విధానాలపై ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సంబంధిత అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి బాలబాలికలకు ఉచిత విద్య, పౌష్టిక ఆహారం,నాణ్యమైన వైద్యం,భద్రత కల్పించాలనే అంశాలతో జిల్లా న్యాయ సేవా సంస్థలు,సంబంధిత అధికారుల సమన్వయంతో దేశంలోని బాలబాలికలకు అందించాలనే ఉద్దేశ్యంతో పనిచేస్తున్నాయని,సంబంధి అధికారులతో చర్చించి సంక్షేమ పాఠశాలలో గ్రామీణ పాఠశాలలలో బాలబాలికలకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. నేటి సమాజంలో తరచుగా బాల్యవివాహాలు జరుగుతున్నాయని ఈ బాల్య వివాహాల వల్ల బాలికలు అనారోగ్యానికి గురికావడం వంటి దుష్ప్రభావాలపైన అవగాహన కల్పించాలని,ఈ బాల్య వివాహాలను నిరోధించడానికి సమిష్టిగా పనిచే యలని సూచించారు.అమాయక బాలబాలికలను,విద్యార్థులను ఈ మాదకద్రవ్యాల రవాణాకు ఉపయోగిస్తున్నారని కావున విద్యార్థులు బహు జాగ్రత్తతో మెలగాలని సూచించారు బాల బాలికలకు సమస్యలు ఎదురైన 1098 లేదా 15100 టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఉమెన్ డెవలప్మెంట్,చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శారద,ఏలూరు,పశ్చిమగోదావరి జిల్లాల డీసీపీఓలు సిహెచ్ సూర్యచక్రవేణి,రాజేష్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ జి.నాగేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ విశ్వేశ్వర రెడ్డి చైల్డ్ రైట్స్ అడ్వకేసీ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌పై అమెరికా దాడులు దుర్మార్గం




– యుద్ధం వద్దు ప్రపంచ – శాంతి కావాలి : వామపక్షాల నిరసన

**ఏలూరు,మేజర్‌న్యూస్** : ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం ఏలూరులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అమెరికా యుద్ధోన్మాదం నశించాలి.. యుద్ధం వద్దు.. ప్రపంచ శాంతి కావాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యదర్శి బద్దా వెంకట్రావు, ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి శ్రావణంపూడి నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మన సాంప్రదాయ విదేశాంగ విధానానికి ఇది విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇరాన్ పై దాడులతో ఆయిల్ సంక్షోభం వస్తుందని ఆందోళన చేశారు. దీనివలన మన దేశ ప్రజలపై భారాలు పడతాయని చెప్పారు.భారత్ కు ఇరాన్ ఎల్లప్పుడూ స్నేహపూర్వకంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రతి కష్ట సమయంలోనూ భారత్ కు మద్దతు ఇస్తోందన్నారు.ఇరాన్ పై దాడి చేయడానికి అమెరికా కుంటిసాకులు చెబుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్.లింగరాజు,డి ఎన్ వి డి ప్రసాద్, కె.శ్రీనివాస్,పి.రామకృష్ణ, నారపల్లి రమణారావు,ఎస్. మహంకాళీ రావు,ఎ.శ్యామలారాణి, అరుణ,ఆర్ వి ఎస్ నారాయణ,వై.కనకారావు, గొట్టాపు రవి కిషోర్, కట్టా భాస్కరరావు, పిచ్చుక ఆదిశేషు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు యర్రా శ్రీనివాస్ రావు, ముంగం అప్పారావు,పల్లి లింగరాజు,గడసాల వెంకటరమణ, ప్రసాదు,కాకర్ల శ్రీను,బి.వీరభద్రం,నాగరాజు, సాయి,యు .రాంబాబు,నాగేశ్వరరావు, మురళి,లోవరాజు,యూ.శ్రీను,మాణిక్యాల రావు, దుర్గారావు, ఎం సిపిఐయు నాయకులు డి. ఈశ్వరరావు పాల్గొన్నారు.

# బిజెపిని ఒంటరి చేసి ఓడించాలి






– సిపిఎం వర్గ, ప్రజా పోరాటాలతో బలం పెంచుకోవాలి

**ఏలూరు,మేజర్‌న్యూస్** : బిజెపిని ఒంటరి చేసి ఓడించాలని, సిపిఎం వర్గ, ప్రజా పోరాటాలు నిర్వహించి ప్రజా పునాదిని పెంచుకోవాలని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి బుధవారం ఏలూరులోని పవర్ పేటలో గల సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ శాఖ కార్యదర్శి, ముఖ్య నాయకుల శిక్షణ తరగతుల్లో పిలుపునిచ్చారు. గత రెండు రోజులుగా జరుగుతున్న శిక్షణా తరగతులకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి రామకృష్ణ ప్రిన్సిపల్ గా వివరించారు. ఈ శిక్షణ తరగతుల్లో అఖిలభారత మహాసభల నిర్ణయాలు, శాఖ కార్యదర్శి లో పని విధానం, ప్రజా సంఘాల నిర్మాణం అనేఅంశంపై రవి మాట్లాడుతూ సిపిఎం పార్టీ అఖిలభారత 24వ మహాసభలు తమిళనాడు రాష్ట్రంలోని మధురైలో జరిగాయని,ఆసందర్భంగా ఆమోదించిన రాజకీయ తీర్మానం, నిర్మాణ నివేదిక గూర్చి తెలిపారు. 2024 ఎన్నికల్లో పార్టీ తీసుకున్న ఎత్తుగడల్లో భాగంగా దేశంలో ఇండియా బ్లాక్ ఏర్పాటు చేసి బిజెపి స్వతంత్రంగా అధికారంలోకి వచ్చే అవకాశాలను దెబ్బకొట్టగలిగామని తెలిపారు. బిజెపి వలన దేశ రాజ్యాంగానికి వచ్చే పెను ప్రమాదాన్ని అడ్డుకున్నామని వివరించారు. సిపిఎం పార్టీ తన బలాన్ని పెంచుకునేందుకు జిల్లాలోని శాఖలు సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు. ముఖ్యంగా వర్గ పోరాటాలు, ప్రజా పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ప్రతి గ్రామంలో వార్డుల్లో పార్టీ శాఖ ఏర్పాటు చేయాలని తెలిపారు. క్లాసుల్లో హాజరైన వారికి డి.ఎన్.వి.డి ప్రసాద్ జూలై 9న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె, వ్యవసాయ కార్మిక, రైతుల నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా నాయకులు జి.రాజు,కే శ్రీనివాస్, ఎన్.హనుమాన్లు, పి. పాండురంగారావు,ఎన్. నారపల్లి రమణారావు, కట్టా భాస్కర్, ఎస్.మహంకాళి, ఆర్‌వివిఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వయస్సులోనే అంతరిక్షంలో అడుగు పెడుతున్న దంగేటి జాహ్నవి






**పాలకొల్లు,మేజర్‌న్యూస్**: 23 సంవత్సరాల వయస్సు గల పాలకొల్లుకు చెందిన దంగేటి జాహ్నవి అంతరిక్ష పరిశోధనకు అడుగుపెట్టే అవకాశం రావడం, అమెరికాకు చెందిన టైటాన్ స్పేస్ 2029 ప్రైవేట్ మిషన్ కోసం ఎంపిక కావడం భారతదేశంలో తొలి మహిళ రావడం గర్వకారణం,జాహ్నవిని పలువురు అభినందిస్తున్నారు.

## భార్య పుట్టింటికి వెళ్ళిందని చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య



**భీమడోలు,మేజర్ న్యూస్** : భార్య పుట్టింటికి వెళ్ళిందని మనస్తాపం చెందిన భర్త తాను పని చేసే చోటే చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన భీమడోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత షుగర్ ఫ్యాక్టరీలో జరిగింది. ఎస్ సాయిబాబు (30) పాత షుగర్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు.ఇతనికి కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. పాత షుగర్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీగా పనిచేస్తున్న అతను మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు షిఫ్ట్ లో ఉన్నాడు. రాత్రి 10 గంటలకు షిఫ్ట్ దిగవలసిన ఉండగా రిలీవర్‌కు అతను కనిపించలేదు . అతని కోసం వెతుకులాట ప్రారంభించగా ఫ్యాక్టరీలో ఉన్న చెరువు పక్కన దుస్తులు కనిపించడంతో చెరువులో వెతకగా బుధవారం మృతదేహం లభ్యమైంది.

## విద్యార్థుల సౌకర్యార్థం బస్సు ఏర్పాటు

– ఆర్టీసీ జోనల్ చైర్మన్ అప్పలనాయుడు చొరవ



**ముసునూరు,మేజర్ న్యూస్** : మండలంలోని గుడిపాడు, వలసపల్లి, గొల్లపూడి, చెక్కపల్లి తదితర గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయబడింది. ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు చొరవతో ఈ సౌకర్యం ప్రారంభమైంది. విద్యార్థులు ఏలూరులో ఉన్న విద్యాసంస్థలకు వెళ్లేందుకు ఆటోలు,ద్విచక్ర వాహనాలపై ఆధార పడుతుండటంతో తరచూ ప్రమాదాల బారినపడుతున్నారు.

ఈ నేపథ్యంలో గ్రామస్థుల తరపున పాఠశాల స్థల దాత రాయంకుల రామారావు ఆర్టీసీ చైర్మన్‌ను కలిసి తమ వినతిని తెలియజేశారు. వినతిని సానుకూలంగా స్వీకరించిన చైర్మన్ అప్పలనాయుడు వెంటనే స్పందించి, ఏలూరు డిపో నుండి ధర్మాజీగూడెం మీదుగా వలసపల్లి, గుడిపాడు, చెక్కపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించారు. ఈ బస్సు సోమవారం నుంచి సేవలందించడం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగబాబు మాట్లాడుతూ 'పాఠశాల స్థలదాత రామారావు ప్రోత్సాహంతో, ఆర్టీసీ చైర్మన్ సహకారంతో విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించడం అభినందనీయం. ఇది పలు గ్రామాలకు చెందిన నిరుపేద విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడుతుంది" అని తెలిపారు. గ్రామస్తులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కొత్త బస్సును ఘనంగా స్వాగతించారు. విద్యార్థుల విద్యా హక్కును గుర్తించి, సమయోచితంగా స్పందించిన ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# యువత,విద్యార్థినిలు సైబర్ నేరగాళ్ల వలలో పడవద్దు






**– అదనపు ఎస్‌పి ఎన్ సూర్య చంద్ర రావు హితవు**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** యువత ముఖ్యంగా విద్యార్థినులు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా జాగ్రత్త వహించాలని అదనపు ఎస్‌పి ఎన్ సూర్య చంద్ర రావు అన్నారు. స్థానిక సెయింట్ తెరెసా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం సైబర్ క్రైమ్ పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా సూర్య చంద్ర రావు మాట్లాడుతూ వివిధ రకాలైన సైబర్ నేరాలు వాటి నుంచి తప్పించుకునే మార్గాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. వివిధ రకాలైన నేరాలలో గంజాయి ఎడిష్డిక్షన్ పై ఫిర్యాదుకై 181కి, మహిళలపై జరిగే నేరాలకు 1098కి, మహిళల రక్షణకై శక్తి యాప్ ను ఉపయోగించాలని తెలియజేశారు. సైబర్ క్రైమ్ ఎస్సై శ్రీమతి వల్లి పద్మ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ కు సంబంధించిన ఫిర్యాదులు1930 నంబరుకు తెలియజేయాలన్నారు. ఏపీకే హెల్ప్, ఎస్బిఐ యోనో లాంటి పేర్లతో వస్తున్న ఫేక్ లింక్స్ ను క్లిక్ చేయడం ద్వారావ్యక్తిగత సమాచారం వారికి చేరవేయబడుతుంది, తద్వారా కష్టనష్టాలను ఎదుర్కోవలసి వస్తుంది. కావున లింక్స్ వచ్చినప్పుడు తొందరపడి క్లిక్ చేయకుండా సరైనవో కాదో చూసుకోవాలని తెలియజేశారు. అపరిచిత వ్యక్తులు కాల్ చేసి ఓటీపీలు అడిగినప్పుడు 1930 నెంబర్ కు ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఏలూరు టౌన్ డిఎస్పి శ్రావణ్ కుమార్, విమెన్ పోలీస్ స్టేషన్ సిఐ సుబ్బారావు, త్రీటౌన్ సి ఐ వి కోటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కే స్వర్ణలత, ప్రోగ్రాం ఆఫీసర్లు,విద్యార్థినులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులకు పోలీస్ శాఖ తరపున అడిషనల్ ఎస్పీ ఎన్ సూర్యచంద్రరావు టీ షర్ట్ లను అందచేసారు.

## ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష

**– 42 సీట్లు – 650 మంది విద్యార్థుల పోటీ**



**పెదవేగి,మేజర్ న్యూస్:** డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల్లో 6వ తరగతినుంచి 9వ తరగతివరకు మిగిలిన సీట్లకు 25వ తేదీ బుధవారం నిర్వహించిన ప్రవేశపరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పశ్చిమగోదావరి జిల్లా లోని పెదవేగి,ఆరుగొలను (ఓల్డ్), ఆరుగొలను (న్యూ), చింతలపూడి, ఎల్బీచర్ల బాలుర గురుకుల విద్యాలయాల్లో ఈ ఏడాదికి సంబంధించి మొత్తం 42 ఖాళీలు ఉన్నాయని, వాటి భర్తీకి బుదవారం ప్రవేశపరీక్ష నిర్వహించామని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కోఆర్డినేటర్ బి.ఉమాకుమారి తెలిపారు. బాలురకు సంబందించి పెదవేగి గురుకుల విద్యాలయంలో పరీక్ష నిర్వహించామని, 42 ఖాళీలకు సంబంధించి 650మంది వరకు విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, 6, 7 తరగతులకు ఉదయం 10నుంచి 11 గంటలమధ్య. 8, 9 తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్య పరీక్ష నిర్వహించామని ఆమె తెలిపారు. పరీక్ష ప్రశాంతంగా జరిగిందని. మెరుగైన ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఖాళీలను భర్తీ చేస్తా మని ఆమె వివరించారు. పెదవేగి గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ ఏవి.శివప్రసాద్, వైస్ప్రిన్సిపాల్ నిర్మలకుమారి పరీక్ష నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ప్రేమ,ఆదరాభిమానం చూపే కో-ఆప్షన్ మెంబర్ పెదబాబు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఎస్ఎంఆర్ సంస్థల అధినేత,నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు పుట్టినరోజు సందర్భంగా పలువురు కార్పొరేటర్లు బుధవారం ప్రేమాలయంలో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి వారికి భోజనాలు ఏర్పాటు చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు.దేవరకొండ శ్రీనివాసరావు,సబ్బన శ్రీనివాసరావు,బత్తిన విజయ్ కుమార్, జున్నూరు కనక నరసింహారావు,పాము శామ్యూల్,ఈదుపల్లి పవన్ శానం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ ఎం ఆర్ పెదబాబు మంచి ఉన్నతమైన మనసు కలిగిన వ్యక్తి అన్నారు. ఎదుట వ్యక్తి ఎంతటి వారైనా ప్రేమ, ఆదరాభిమానంతో మాట్లాడే వ్యక్తి అన్నారు.అటువంటి వ్యక్తి నిండు నూరేళ్లు జీవించి ఎంతో మంది పేద ప్రజలకు ఆయన సేవలు అందించాలని వారు దేవుణ్ణి ప్రార్థించారు.

# కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి



**భీమవరం,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది స్థానిక వెంటే వారి తోట సుందరయ్య భవనంలో జరిగిన రాజకీయ శిక్షణా తరగతుల్లో సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి బి వాసుదేవరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మొండి చెయ్యి చూపారని ఆయన అన్నారు అనేక సంవత్సరాలుగా టిట్కో ఇల్లు కోసం లబ్ధిదారులు లక్షల రూపాయలు అధిక వడ్డీలకు అప్పులు చేసి ప్రభుత్వానికి కట్టిన ఇంతవరకు టిట్టుకో ఇల్లు లబ్ధిదారులకు ఇవ్వలేదని ఆయన వాపోయారు ఒకవైపు అప్పు చేసిన డబ్బులకు వడ్డీలు కట్టలేక మరోవైపు ఇంటి అద్దెలు చెల్లించలేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు పాలకులు మారుతున్నారు కానీ పేదవాడి సొంత ఇంటి కల నెరవేరటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కూడా జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలపై భారాలు వేసినందుకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పి ఇంటికి సాగనంపారని ఆయన అన్నారు కూటమి ప్రభుత్వం కూడా ఆ విధానాలే అమలు చేస్తే ఆ ప్రభుత్వానికి పట్టిన గతి పడుతుందని ఆయన హెచ్చరించారు. 29 వ వార్డు ప్రకాష్ నగర్ ఏడవ వార్డు గాంధీనగర్ ప్రాంతాల్లో ఇప్పటికీ వ్యక్తిగత మరుగుదొడ్లు ఇంటింటికి కులాయి కలెక్షన్ ఆధార్ కార్డులు లేక మైదానం గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా ఎం వైకుంఠ రావు జి రామకృష్ణ వ్యవహరించుగా మతోన్మాదం దాని ప్రమాదం పాఠాన్ని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎంఆంజనేయులు బోధించారు,ఈ క్లాసులకు వివిధ ప్రాంతాల నుండి సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా సామగ్రి పంపిణీ



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలో గల క్లస్టర్ స్కూల్ బిఆర్‌యంవి క్లస్టర్ హైస్కూల్ చైర్మన్ ఝాన్సీ లక్ష్మీబాయి సౌజన్యంతో క్లస్టర్ పాఠశాలలో ఉన్న పది ప్రైమరీ స్కూలుకు ఆమె పలకలు,పెన్సిల్, పెన్స్,స్కేల్స్,చాక్ మార్,ఎరేజర్ మొదలైన విద్యాసామాగ్రిని అందజేశారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ సెక్రటరీ రాయపూడి భవానీ ప్రసాద్. రాజ్ కుమార్ ఇతర ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన రహదారి పనులు పరిశీలించిన జెడ్‌పి చైర్ పర్సన్ పద్మశ్రీ



**పెదపాడు,మేజర్ న్యూస్ :** మండలం లోని సత్యవోలు నుంచి వడ్డీగూడెం వరకు నూతన రహదారి నిర్మాణ పనుల ను పరిశీలి స్తున్న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్. దశాబ్దాలుగా ప్రజలను బాధిస్తున్న రహదారి సమస్యకు ఎట్టకేలకు ముగింపు పలికిన కూటమి ప్రభుత్వం. ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్షను నెరవేర్చే దిశగా వేయబడుతున్న ఈ రహదారి ప్రాంత అభివృద్ధికి మైలురాయిగా నిలవనుంది.

## దుర్గమ్మ తల్లి ఆలయానికి మంత్రి నిమ్మల 40 సిమెంట్ బస్తాలు వితరణ



**పోడూరు, మేజర్ న్యూస్:** మండలం మట్టపర్రు గ్రామం పెద్దపాలెం శివారు దుర్గమ్మ తల్లి ఆలయా నిర్మాణానికి సహాయం చేయవలసిందిగా ఆలయ కమిటీ జలవనురుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు ని కోరారు. ఆయన తన తండ్రి పేరు మీద స్థాపించిన ధర్మారావు ఫౌండేషన్ ద్వారా 40 సిమెంట్ బస్తాలను బుధవారం ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందజేశారు, ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పీతల శ్రీను మేడిశెట్టి కేశవ నాయకులు యెల్లమెల్లి వెంకటరావు కేత వెంకట హరికృష్ణ తంగెళ్ల విష్ణు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

## గంజాయి కలిగి ఉన్న నలుగురు వ్యక్తుల అరెస్టు



**పెదవేగి,మేజర్ న్యూస్:** పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామ పరిధిలోగల జాతీయ రహదారి-16 పక్కన ఉన్న సర్వీస్ రోడ్డులో ఒక నలుగురు వ్యక్తులు గంజాయి అమ్ముతున్నారనే సమాచారంపై జిల్లా ఎస్.పి ఆదేశాల మేరకు, ఏలూరు డి.ఎస్.పి పర్యవేక్షణలో, ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ వి. కోటేశ్వరరావు అధ్వర్యంలో ఎస్ఐ రాంబాబు సిబ్బంది గంజాయి కలిగి ఉన్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. మధ్యవర్తులతో సమక్షంలో పై ప్రదేశం వద్ద గంజాయి కల్గి ఉన్న 4 వ్యక్తులను అందులో ముగ్గురు పెద్దవారు,ఒకరు జువెనైల్‌ను అరెస్ట్ చేశారు. సులభంగా డబ్బులు సంపాదించాలనే కోరికతో ఈ నేరానికి పాల్పడ్డారు. వారి వద్ద నుండి 9 కిలోల గంజాయి,ఒక పల్సర్ మోటారు సైకిల్ ,రూ.4100 నగదు,4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ వి.కోటేశ్వరరావు వారికి సహకరించిన సబ్ ఇన్స్పెక్టర్ రాంబాబు,ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# ప్రకటిత ఎమర్జెన్సీ ఆనాడైతే - అప్రకటిత ఎమర్జెన్సీ ఇప్పుడు




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** 50 సంవత్సరాల క్రితం ఇందిరాగాంధీ ఆనాడు ఎమర్జెన్సీని ప్రకటిస్తే నేడు బిజెపి హయాంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందని సిపిఎం కార్యదర్శి ఎ.రవి ఉద్ఘాటించారు. స్థానిక పవర్ పేటలో గల జిల్లా కార్యాలయం ఉద్దరాజు రామం భవనంలో ఎమర్జెన్సీ పై జరిగిన జిల్లా సదస్సుకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.ఎన్.వి.డి ప్రసాద్ అధ్యక్షత వహించారు.సదస్సుకు ముఖ్య వక్తగా విచ్చేసిన రవి మాట్లాడుతూ నేటికీ ఎమర్జెన్సీ ప్రకటించి 50 సంవత్సరాలు పూర్తవుతుందని తెలిపారు. 1975 జూన్ 25వ తేదీన అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీని ప్రకటించిందని అన్నారు. ఆనాడు ఇందిరాగాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ పరిపాలన ఎడల దేశ ప్రజలు తీవ్ర వ్యతిరేకతను కలిగి ఉండడం, దేశవ్యాప్తంగా అన్ని వర్గాల, తరగతుల ప్రజలు పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించడంతో ప్రభుత్వంపై పెరిగిపోతున్న వ్యతిరేకతను నిరంకుశంగా అణచివేసేందుకు దుర్మార్గపూరితమైన ఎమర్జెన్సీని ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో ప్రకటించిందని తెలిపారు.

ఆ ఎమర్జెన్సీ లో దేశంలో అత్యధికంగా కమ్యూనిస్టు పార్టీకి చెందిన అనేకమంది నాయకులు నిర్బంధానికి గురయ్యారని, అరెస్టులై జైలుకు తరలించబడ్డారని గుర్తు చేశారు. దేశంలో ఉన్న ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ కు చెందిన వారు ఆనాటి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని సమర్థించారని స్పష్టం చేశారు.సిపిఎం ఏలూరు నగర సీనియర్ నాయకులు కంది విశ్వనాథం ఆనాటి ఎమర్జెన్సీ కాలాన్ని గుర్తు చేసుకొని, అవి ఒక చీకటి రోజులని తన ఆవేదనను వ్యక్తం చేశారు.ఈ సదస్సులో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.లింగరాజు, జి.రాజు, కె.శ్రీనివాసు, పి. రామకృష్ణ, జిల్లా నాయకులు గుడిపాటి నరసింహారావు తదితరులు పాల్గొని మాట్లాడారు.

## ధాన్యం డబ్బులు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలి

### ఏపి కౌలురైతుల సంఘం డిమాండ్



**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :** పంట చేతికొచ్చిన తర్వాత నెలలు తరబడి ధాన్యం డబ్బులు ఇవ్వకపోవడంతో కౌలు రైతులకు పంటనుండి వచ్చే ప్రతిఫలం కనీసం తెచ్చిన అప్పుల వడ్డీలకు కూడా సరిపోవడం లేదని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు ఆవేదన వ్యక్తంచేశారు.

ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా కమిటీ సమావేశం మార్టేరులోని రోటరీ క్లబ్ లో కూసంపూడి సుబ్బరాజు అధ్యక్షతన జరిగింది.అనంతరం ధాన్యం డబ్బులు ఇవ్వాలని పంచాయతీ సెంటర్ వద్ద కౌలురైతులు, జిల్లా కమిటీ సభ్యులు ఆందోళన చేశారు.ఈసందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ ధాన్యం అమ్మి రెండు నెలలవుతున్నా రైతుల డబ్బులు రైతులకు ఇవ్వకపోవడం దారుణమన్నారు. జిల్లాలో దాదాపు మూడువేల మంది కౌలురైతులు రైతులకు 250 కోట్ల రూపాయలు వరకు రావాలని తెలిపారు . ప్రభుత్వం ధాన్యం డబ్బులు వెంటనే ఇవ్వకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. సమావేశంలో కౌలురైతులందరికి భూయజమాని సంతకంతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులిచ్చి అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేశామన్నారు.సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్, కవురు శ్రీనివాస్, ఇంజేటి శేఖర్, కేతాపూర్ణారావు, కర్రి నాగిరెడ్డి, మన్నె నగేష్, ఉందుర్తి శ్రీను,గుత్తుల వెంకటేశ్వరరావు, కేతా పాటియ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్ని ప్రభుత్వ పాఠశాలలలో ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యం




**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :** అన్ని ప్రభుత్వ పాఠశాలలలో ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా అందరు ఉపాధ్యాయులు పని చేయాలని పశ్చిమ గోదావరి జిల్లా డి.ఈ.ఓ.ఈ.నారాయణ అన్నారు.బుధవారం సాయంత్రం మండలంలోని మార్టేరులో జరిగిన నరసాపురం డివిజన్‌లోని ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులతో జరిగిన సదస్సు లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సదస్సులో స్థానిక ఎం. ఈ. ఓ. లు వై. లక్ష్మీనారాయణ, యు. నాగేశ్వరరావు, పోడూరు ఎంఈ.ఓ.లు జి.వి.ఎస్. విజయకుమార్, జి.వి. సూర్య నారాయణ, తణుకు ఎం.ఈ.ఓ శ్రీనివాస రావు,పలు మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం

# ఎపిడబ్ల్యూజెఎఫ్ నిరంతర పోరాటం

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** దీర్ఘ కాలికంగా ప్రభుత్వం వద్ద పెండింగ్ లో వున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ల సమాఖ్య (ఎపిడబ్ల్యూజెఎఫ్ ) నిరంతరం పోరాటం సాగిస్తూనే వున్నదని ఎక్కడ తగ్గేదేలేదనిరాష్ట్రప్రధానకార్యదర్శిజి ఆంజనేయులు పేర్కొన్నారు .ఏలూరు జిల్లా ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం సాయి బాలాజీ టౌన్‌షిప్ లోని మోహన న్యూట్రిషన్ సెంటర్‌లో జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి అంజనేయులు పలు అంశాలు ప్రస్తావించారు. జర్నలిస్ట్ లు ఎదుర్కొనే అనేక సమస్యలపై చర్చ జరిగింది.ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన ఇళ్ల స్థలాల హామీ వర్కింగ్ జర్నలిస్ట్ లకు అక్రిటిడేషన్ల మంజూరు సీనియర్ లకు పెన్షన్లు తదితర కార్యక్రమాలు అమలు చేయాలని ఆయన కోరారు.

– కూటమి ప్రభుత్వం హామీ లు నెరవేర్చాలి –గతంలో ముఖ్యమంత్రి గాచంద్రబాబు నాయుడు జర్నలిస్ట్ లకోసం అనేక కార్యక్రమాలు ప్రకటించిననేపథ్యంవుందని రాష్ట్ర కార్యదర్శి కె ఎస్ శంకర రావు అన్నారు. కూటమి ప్రభుత్వం కూడా ఎన్నికల్లో గ్రామీణ పాత్రికేయులకు మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తాం మని పేర్కొన్నారన్నారు.అక్రిటిడేషన్‌లు పని చేసే వారందరికీవివక్ష లేకుండా



ఇస్తామన్నారని గుర్తు జేశారు. వాటిని అమలు చెయ్యాలని కోరారు. ఫేడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె జబీర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ కె బాలశౌరి,ఎస్‌కె బాజ్జి,చింతలపూడి నియోజకవర్గం ఫెడరేషన్ అధ్యక్షుడు కె చిన్నా రావు, కార్యదర్శి గొల్లమందలశ్రీనివాస్,జిల్లా ఉపాధ్యాయక్షుడుకె.కిరణ్ రవి, జాయింట్ సెక్రటరీ కలపాలశ్రీనివాస్, డివిజన్ ప్రెసిడెంట్ పిఎన్‌వి రామారావు, బి.ప్రసాద్‌రాజు,కిషోర్,నక్కా శ్రీను, అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## సంవిధాన్ హత్యా దివస్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మధ్యాహ్నం కళాశాల ఆధ్వర్యంలో సంవిధాన్ హత్యా దివస్ నిర్వహించారు. ఈకార్యక్రమానికికళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ గుత్తా గిరిబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ 1975 జూన్ 25నఇదే రోజు అత్యవసర పరిస్థితిని ప్రకటించడం ద్వారా భారతీయులకురాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కుల ను కాలరాశారన్నారు. అనంతరం రాజనీతి శాస్త్ర అధ్యాపకులు టివెంకటదుర్గాప్రసాద్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితి కాలంలో హక్కుల హణనం ఏవిధంగాజరిగిందో సోదాహరణం గా వివరించారు. కార్యక్రమాన్ని చరిత్ర అధ్యాపకులు సిహెచ్ కృష్ణ చైతన్య సమన్వయం చేయగా,వైస్ ప్రిన్సిపల్ కెఅజయ్ కుమార్,వివిధ విభాగాల అధ్యాపకులు వివెంకట్రావు,కే రమేష్,డాక్టర్ఎంరాంబాబు,ఎస్‌పరమేశ,డా.ఎం విజయకుమార్, టీవీఎస్ పద్మావతి,డాక్టర్ పిఆర్ కావ్య శ్రీ,ఎస్ సుస్యలత,డి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఏలూరు జిల్లా రెండవ మహాసభలు జయప్రదం చేయండి



**పెదపాడు,మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు జిల్లా 2వ మహాసభలు జయప్రదం చేయాలని పెదపాడు మండలంలోని గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ఇన్చార్జి అడ్డగర్ల లక్ష్మీ ఇందిర మాట్లాడుతూ భారతకమ్యూనిస్టుపార్టీ భారతదేశం లో ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ వందలలో ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం వారి హక్కులను కాపాడడం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాటాలను ఉద్యమాలను స్మరించుకుంటూ ఏలూరు ఏరియా ఏలూరు జిల్లా రెండో మహాసభలను ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు జూలై 5,6,7 తేదీలలో చింతలపూడి మండలంలో జరుగుతున్న జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెదురుపర్తి శారద,లక్కోజు జగదీశ్వరి, అరుణ,కుమారి, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నివారణపై అవగాహన ర్యాలీ



**నూజివీడు,మేజర్ న్యూస్ :** ప్రపంచ మత్తు పదార్థాల నివారణ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి ప్రసాద్ పర్యవేక్షణలో, టౌన్ ఇన్‌స్పెక్టర్ సత్య శ్రీనివాస్ సిబ్బందితో కలిసి మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీను పట్టణ వ్యాప్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు, విద్యార్థులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ర్యాలీ సందర్భంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల:శారీరక, మానసిక ఆరోగ్యానికి కలిగే నష్టం,కుటుంబాల పతనం,నేరాలు, యువత భవిష్యత్తు నాశనం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.

ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ 'డ్రగ్స్ వినియోగం అనేది తాత్కాలిక మత్తే కానీ దీని ఫలితం జీవితాంతం బాధే. యువత తమ విలువైన జీవితాలను ఈ మత్తు పదార్థాలకు బలి చేయకూడదని అన్నారు. పోలీసుశాఖ డ్రగ్స్‌సరఫరా, వినియోగంపై గట్టి పర్యవేక్షణ జరుపుతూ, జిల్లా అంతటామత్తుపదార్థాల నిర్మూలన కు చర్యలు చేపడుతోంది. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజాన్ని మేల్కొలిపే దిశగా ముందడుగు కావాలని అధికారులు అభిప్రాయపడ్డారు.

# మున్సిపాలిటీ ఇంజనీరింగ్ కార్మికులకు వైసీపీ మద్దతు

## ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెండ్ర వీరన్న




**నర్సాపురం,మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీలో పని చేస్తున్న అవుట్సోర్సింగ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ సమస్యలు పరిష్కరించాలని, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గత మూడు రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. బుధవారం వైసిపి ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మున్సిపాలిటీ ఇంజనీరింగ్ వర్కర్స్కు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, మున్సిపాలిటీలో 10 ఏళ్ల పైబడి పని చేస్తున్న ఇంజనీరింగ్ కార్మికుల క్రమబద్ధీకరించి టెక్నికల్ రూ 29.200 రూపాయలు, నాన్ టెక్నికల్ కార్మికులకు 24500 రూపాయలు జీతాలు పెంచి, వారి కుటుంబాలకు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు పొందే విధంగా సర్కార్ చర్యలు తీసుకోవాలన్నారు. విధుల్లో మృతి చెందిన కార్మికులకు 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, విధుల్లో పనిచేస్తూ అంగవైకల్యం చెందినవారికి 5 లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో అంగన్వాడీలకు 15 వేల రూపాయల నుండి 21000 రు, పెంచి వారి కుటుంబాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రతి సంక్షేమం అందే విధంగా ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆ నిర్ణయం తీసుకున్నారని,ఇంజనీరింగ్ కార్మికులకుకూడాఆ రకమైనటు వంటి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకువెళ్తానని ఆయన అన్నారు. కార్మికసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అత్యంత ప్రధానమైనవి ప్రాథమిక హక్కులు




**కైకలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక వైవిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కైకలూరులో బుధవారం చరిత్ర శాఖ ఆధ్వర్యంలో సవిధాన్ హత్య దివస్ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వై శ్రీలత అధ్యక్షతన ఊహించగా కైకలూరుకు చెందిన ప్రముఖ న్యాయవాది కె.శరత్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ 1975లో విధించిన ఎమర్జెన్సీ కథనానంతరం పరిస్థితులను వివరిస్తూ ఆనాటి ప్రజాస్వామ్యం రక్షకులను జైల్లో పెట్టిన సంఘటనలు అలాంటివి పునరావృతం కాకుండా ఉండుటకు రాజ్యాంగ హక్కులపై విద్యార్థులకు ఉండవలసిన అవగాహనను వివరించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాథమిక హక్కులు అత్యంత ప్రధానమైనవి అని 1975లో విధించిన ఎమర్జెన్సీ వల్ల అనేకమందిని జైల్లో పెట్టిన సందర్భాన్ని గుర్తు చేశారు. పాలకులు ఎవరైనా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా ఎం.హరిప్రసాద్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న పాలకులు ఎవరైనా ప్రజాస్వామ్య బద్దంగా పరిపాలించినప్పుడు ప్రజలుసుభిక్షంగా ఉంటారని హక్కులుపరిరక్షించబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయ ప్రకాష్,బి.వేదాంతం,జలబాబు, వీర్రాజు, అడపా కేదిరి, రవికుమార్, కళాశాల సిబ్బందితో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రుస్తుం బాధలో సమాధి తొలగింపు



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని రుస్తుంబాద పంచాయతీ యడ్లపల్లి వారి తోట సమీపంలో సమాధిని బుధవారం రెవెన్యూ పోలీస్ అధికారులు తొలగించారు. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని లక్ష్మణే శ్వరం పంచాయతీ నక్క వారి పేటలో నివాసం ఉంటున్న ఇంజేటి వరప్రసాద్ కుటుంబ సభ్యులు రుస్తుం బాధలో నివాసాల మధ్య నాలుగు సెంట్లు స్థలాన్ని కొనుగోలు చేశారు. ఇటీవల ఇంజేటి వరప్రసాద్ మృతి చెందడంతో ఆ శవాన్ని రాత్రి సమయంలో రుస్తుం బాధలో సమాధి చేశారు. దీనిపై గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. వరప్రసాద్ కుటుంబ సభ్యులకు అధికారులు నోటీస్ ఇచ్చినప్పటికీ స్పందించకపోవడంతో గ్రామస్తుల అభ్యంతరం మేరకు సమాధిని తొలగించి శవ పంచ నామా నిర్వహించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ కుటుంబ సభ్యులు, అధికారుల మధ్య వాగ్వివాదం జరిగింది. నివాసాల మధ్య సమాధి ఉండటాన్ని స్థానికులు అంగీకరించకపోవడంతో తొలగించి నక్క వారి పేటలో సమాధి చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ, రూరల్‌సీఐదుర్గాప్రసాద్,ఎస్సైవెంకట సురేష్,ఆర్ఐ లక్ష్మీనారాయణ, బందెల రవీంద్ర,వీఆర్వోలు సత్తిబాబు, పంచాయతీ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్‌అదాలత్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

## న్యాయమూర్తి గంగరాజు

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**జూలై 5ననిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌పై ప్రత్యేక దృష్టిసారించాలని, కక్షిదారులకు సమ న్యాయం అందించుటలో పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సివిల్ జడ్జి ( సీనియర్ డివిజన్) జి. గంగ రాజు అన్నారు. బుధవారం కోర్ట్ హాల్ లో పోలీసు ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీ చేయడానికి వీలుపడే కేసులను ముందుగా గుర్తించి ఇరుపార్టీలకు నోటీసులు ఇచ్చి కౌన్సెలింగ్ ఇవ్వడం వల్ల కొన్ని కేసులను రాజీ చేయవచ్చునని, లోక్ అదాలత్ ప్రాముఖ్యతను, ముఖ్యోద్దేశం కక్షిదారులకు వివరించాలని అన్నారు. ఇప్పటికే గ్రామాలలో పారా లీగల్ వాలంటీర్స్ ద్వారా లోక్ అదాలత్ ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగిందని, గతంలో కంటే ఎక్కువ కేసులు రాబోయే జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ చేయవలసినదిగా పోలీస్ అధికారులకు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఆర్. వరలక్ష్మి, గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్



దుర్గాప్రసాద్,ఎక్సైజ్ సబ్ ఇనస్పెక్టర్ ఖాసీం, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిద్ధార్థ, నర్సాపురం టౌన్, రూరల్,మొగల్తూరు, యల మంచిలి, స్టేషన్లుకు సంభందించిన పోలీస్ అధికారులు, కోర్ట్ లైజన్ అధికారి సూర్యభాస్కర్‌రావు పోలీస్ స్టేషన్‌లకు చెందిన కోర్ట్ ప్రతినిధులు హాజరయ్యారు.

# పలు గ్రామాల్లో వ్యవసాయ రెవెన్యూ సభలు



**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్** :మండలంలోనికొప్పరు, కంసాలి బేతపూడి,లింగబోయిన చర్ల,చామకూరి పాలెం గ్రామాల్లో వ్యవసాయ శాఖ,రెవెన్యూశాఖద్వారా పొలం పిలుస్తుంది సీసీఆర్‌సి గ్రామసభలు బుధవారంనిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిఏ జ్యోషిల మాట్లాడుతూ రైతులుకు సార్వ వరి సాగులో ముంపు ను తట్టుకునే వరి రకాలు గూర్చి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. సి సి ఆర్ సి కార్డులను ప్రతి కౌలు రైతు పొందాలని,11 నెలలు మాత్రమే కాలపరిమితి అని పంట సాగు పై మాత్రమే హక్కు ఉంటుందని, ఈ పంట నమోదు కి తప్పనిసరిగా ఉండాలని అన్నారు. కావున సొంత రైతులు సహకరించాలని తెలియజేసారు. మండల, ఆర్డిటి కిషోర్, ఆర్ ఐ లక్ష్మీ నారాయణ, గ్రామ సర్పంచ్ నల్లి వరలక్ష్మి, వై సర్పంచ్ అందే కవి,ఎంపీటీసీ పత్తి లక్ష్మి సంపూర్ణ,బద్ద శాంతికుమారి, పొలిశెట్టి నాగముత్యాలరావు, ముక్కు సత్యనారాయణ వీఆర్వోలు. విఏఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొలిశెట్టితో హొటల్స్ స్వీట్ అండ్ బేకరీ నూతన కార్యవర్గ సభ్యుల భేటీ



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం హొటల్స్, స్వీట్ అండ్ బేకరీ గౌరవ అధ్యక్షులు పైబోయిన రఘు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన తినుబండారులను ప్రజలకు అందించి వారి మన్నలనను చోరుగోనేలా వ్యాపారాలు చేయాలని కోరారు. ఆహార పదార్థాల విషయంలో ఖచ్చితమైన నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. హొటల్ యాజమాన్యం వారు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా భద్రత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. హొటళ్లలో వంటశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు వేగి శ్రీనివాస్ నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. హొటల్స్ మరియు స్వీట్‌లిమర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ హొటల్స్ మరియు స్వీట్ అండ్ బేకరీ నూతన కార్యవర్గం

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి : ఎస్ఐ శుభ శేఖర్




**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** స్టేషన్ల పరిధిలోని కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, కుటుంబ తగాదాలు, భూత గాదాలు, మోటార్ బైక్ యాక్సిడెంట్,చిట్‌ఫండ్ వంటి కేసులు ఇతరకేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారించు కోవటానికి, వివిధ కేసులలో సత్వర పరిష్కారానికి రాజీ మార్గం రాజ మార్గంమని ఎస్ఐ శుభ శేఖర్ సూచించారు. బుధవారం స్టేషన్ ఆవరణలో వివిధ కేసులలో వున్నా వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వివిధ సందర్భలలో పరస్పరం కేసులు పెట్టుకున్న ఇరు వర్గాల వారు సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ వారి ధనం మరియు సమయాన్ని వృథా అవ్వకుండా పరస్పర అంగీకారంతో రాజీ చేసుకునే అవకాశం జాతీయ లోక్ అదాలత్ ద్వారా కల్పించ బడి ఉందని,కావున కక్షి దారులు ఈలోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొవాలని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కేసులలో వున్నా వ్యక్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దయవుంచి ఆసుపత్రిపై ఫిర్యాదులు రాకుండా చూడండి

## - 24 గంటలు అందుబాటులో ఉండాలి : ఎమ్మెల్యే బాలరాజు



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** దయవుంచి ఆసుపత్రి మీద ఫిర్యాదులు రాకుండా తీసుకోండనిఎమ్మెల్యే చిర్రీ బాలరాజు వైద్యాధికారులను కోరారు. బుట్టాయిగూడెంలోని కరాటం రంగనాయకమ్మ సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు మాట్లాడుతూ ఆసుపత్రిలోని వైద్యులు ఇక్కడ చేయవలసిన ట్రీట్మెంట్ ఇక్కడ చేయాలని తెలిపారు. ప్రతి కేసుని ఇక్కడనుండి జంగారెడ్డిగూడెం రిఫర్ చేయడంతో అక్కడనుండి ఏలూరు, విజయవాడ రిఫర్ చేయడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ ఆసుపత్రిలో వైద్యం సక్రమంగా చేయడం లేదని అనేక ఫిర్యాదులు వస్తున్నాయని అసహనం వ్యక్తం చేశారు. దయచేసి చెప్పున్నా ఇక నుంచి అయినా రిపీట్ కాకుండా చూసుకోవాలని సూచించారు. మారుమూల ప్రాంతాల్లోని గిరిజనులు ఇక్కడికి వచ్చి వైద్యం చేయించుకుంటారని 24 గంటలు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే చిర్రీ ఆదేశించారు. నిధులు కావలిస్తే ప్రభుత్వంతో మాట్లాడతామని అన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, ఆసుపత్రి సూపర్నెంట్ వసుంధర,వైద్యాధికారి జనార్ధన్ రావు, ఎంపీడీవో కుంజా జ్యోతి,కమిటీ సభ్యులు కరిమికొండ శివాజీ,కరాటం శ్రీకాంత్,పంచాయతీ కార్యదర్శి దేవ ప్రియుడు, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు సరియం రామ్మోహన్,గంగా భవాని తదితరులు ఉన్నారు.

# పాస్టర్స్ అందరూ ఏకతాటి పైకి రావాలి

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** పార్టీలకు అతీతంగా పాస్టర్స్ అందరూ ఏకతాటి పైకి రావాలని బుట్టాయిగూడెం మండల ఫెలోషిప్ పాస్టర్ సిహెచ్ స్టీఫెన్ అన్నారు. పోలవరం నియోజకవర్గంలోని ఏడు మండలాల పాస్టర్స్,కార్యవర్గ సభ్యుల ఈ సమావేశం మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో పాస్టర్స్ మాట్లాడుతూ చర్చిలపై పాస్టర్లపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా ముందుకు రావాలని చర్చ్ లను మనల్ని మనం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోని పాస్టర్ల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల అధ్యక్షులు సాల్మన్‌రాజు, జీవరత్నం, నేనానేలు,పీటర్‌సన్, ఎజ్రా శాస్త్రి, మోషే, తదితరులు ఉన్నారు.




# బీజేపీఎస్ ఉమెన్స్ కళాశాల దగ్గర ఉద్రిక్త పరిస్థితి






- విచారణకు వచ్చిన ఆర్‌జెడిని గేటు దగ్గరే నిలిపివేత
- ప్రిన్సిపాల్‌పై సీరియస్ అయిన ఆర్‌జెడి
- యాజమాన్య వైఖరికి నిరసనగా మహిళా సంఘాలు, దళిత నాయకులు నిరసన

**నరసాపురం,మేజర్‌న్యూస్:** గత రెండు నెలలుగా చారిత్రక నేపథ్యం కలిగిన, పురాతన కళాశాల బిజీబిఎస్ ఉమెన్స్ కళాశాల యాజమాన్య వైఖరికి నిరసనగా సిబ్బంది ఆందోళన చేపడుతున్న విషయం తెలిసిందే. ఇదే విషయమై గతంలో పోలీసులకు కూడా ఫిర్యాదు చేయగా కళాశాల సెక్రటరీ నూలి శ్రీనివాస్ పై కేసు నమోదు చేశారు. కళాశాల అభివృద్ధికి కొంతమంది దాతలు దానం చేసిన భూమిని అమ్మేశారని,కళాశాల భవనాన్ని ప్రభుత్వ హాస్టల్‌కు అద్దెకిఇచ్చారని,యుజిసిగ్రాంట్స్ దుర్విని యోగం చేయటంతో పాటు, కళాశాలలో పనిచేస్తున్నఅవుట్ సోర్సింగ్ సిబ్బందికి జీతాలు చెల్లించటం లేదని తదితర ఫిర్యాదులతో ఇంటర్ కాలేజీయేట్ రీజనల్ డైరెక్టర్ బుధవారం కళాశాలకు విచారణకు వచ్చారు. కళాశాల గేటుకు యాజమాన్యం తాళాలు వేయించింది. సుమారు 30 నిమిషాల పాటు ఆయనతో పాటు వచ్చిన సిబ్బంది గేటు దగ్గర నిల్చుండిపోయారు. ఈ నేపథ్యంలో మేము విచారణకు వస్తున్నట్లు పది రోజులు ముందుగానే నోటీసులు అందజేశాము. విచారణ అధికారిగా వస్తే గేటుకు తాళం వేస్తారని ఆర్జేడి పీవీ కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ ని పిలిపించండి అని కోరగా కొద్దిసేపటికి ప్రిన్సిపాల్ నీరజ గేటు దగ్గరకు వచ్చారు. ఇదేమి సంప్రదాయం మేము వస్తుంటే తాళం వేస్తారా అని ప్రిన్సిపల్ తో అన్నారు. పేద మహిళల అభ్యున్నతి కోసం ఏర్పాటుచేసిన కళాశాల ఆస్తులను అమ్ముకోవటాన్ని నిరసిస్తూ మహిళా సంఘం నేతలు, బహుజన పార్టీ నాయకుడు చింతపల్లి గురు ప్రసాద్ ఆందోళన చేపట్టారు. కళాశాలలో ఆర్‌జెడి విచారణ ప్రారంభించగానే గేటు ముందు మహిళా సంఘాలు, దళిత నేతలు, దివ్యాంగులు నినాదాలు చేశారు. కళాశాల వ్యవస్థాపకులు సర్విశెట్టి ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని మహిళా సిబ్బందిపై లైంగిక వేధింపులకు పాల్పడిన సెక్రటరీ నూలి శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని, పదవి నుండి తొలగించడంతోపాటు, విచారణ జరిపి అరెస్టు చేయాలని ఆందోళన చేశారు. ఈ వార్డుకు చెందిన కావలి నాని కళాశాలకు సంబంధించిన 16 సెంట్లు భూమిని సెక్రటరీ ఆధ్వర్యంలో అమ్మేశారని అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆడిట్ లేకుండా యూజీసీ గ్రాంట్స్ దుర్వినియోగం చేస్తున్నారని విచారణ చేపట్టాలని కళాశాల సభ్యులు కోట్ల రాంకుమార్ ఫిర్యాదు చేశారు. గత ఫిబ్రవరి నుండి మధు శాలిని అనే రెగ్యులర్ ఉద్యోగికి జీతాలు చెల్లించడం లేదని ఆమె ఫిర్యాదు చేశారు. కళాశాలలో చాలా ఏళ్లుగా పనిచేస్తున్న 10 మంది సిబ్బందికి మూడు సంవత్సరములుగా జీతాలు చెల్లించడం లేదని తదితర ఫిర్యాదుల మేరకు ఆర్జెడి బృంద విచారణ చేపట్టింది. కళాశాలలో పనిచేస్తున్న సిబ్బంది అందరితో సమావేశమై వివరాలను సేకరించారు. కళాశాల కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో విచారణకు వస్తున్నట్లు పది రోజులు ముందుగా నోటీసులు అందజేస్తే ఎందుకు హాజరు కాలేదని, ప్రిన్సిపాల్ ని అడిగారు. గేటు బయట నిరసన వ్యక్తం చేస్తూ ఉండగా పట్టణ ఎస్ఐ ముత్యాలరావు ఆధ్వర్యంలో పోలీసులు చేరుకుని చర్చలు జరిపారు. ఆర్జెడి బృందంలో ఏవో ఏవీఎంఎస్ రామచంద్రరావు, సూపరిండెండెంట్ పివిఆర్ కోటేశ్వరరావు, విసతీష్ కుమార్ ఉన్నారు. సెక్రటరీ అందుబాటులో లేకపోవడంతో కావలి నాని ఫిర్యాదుపై మరోసారి విచారణ చేపడతామని వారు తెలిపారు. కొన్ని పత్రాలను ప్రిన్సిపల్ నీరజ నుండి తీసుకున్నారు.

# లైంగిక వేధింపుల కేసులో కోచ్ అరెస్టు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు ఏఎస్ఆర్ స్టేడియంలో సాయి (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ఇండియా) నిర్వహణలోని ఎస్‌టిసి సెంటర్ హాస్టల్ బాలికలపై లైంగిక వేధింపుల కేసులో హాస్టల్ వార్డెన్, కోచ్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఏఆర్‌డిజి కె స్కూల్లో పదో తరగతి చదువుతూ అథ్లెటిక్స్ శిక్షణ పొందుతున్న విద్యార్థినులపై,హాస్టల్ ఇన్‌చార్జ్, హెడ్ కోచ్ దూలం నాగేంద్ర వెంకట వినాయక ప్రసాద్ అసభ్యకరంగా ప్రవర్తిస్తూ,విద్యార్థినులపట్ల అనుచితంగా మాట్లాడు తున్నాడు, తాకరాని చోట తాకుతున్నాడు అనే ఆరోపణలపై, బాధిత విద్యార్థినుల ఫిర్యాదు మేరకు ఏలూరు టూ టౌన్ సీఐ కె.అశోక్ కుమార్ ఆదేశాల ప్రకారం మహిళా ఎస్సై కళ్యాణి బాధితురాలి నుండి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేశారు. కేసు విచారణలో భాగంగా పరారీలో ఉన్న నిందితుడిని ఏలూరు జిల్లా ఎస్ పి కె.ప్రతాప్ శివ కిషోర్,ఆదేశాలపై డీఎస్పీ శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో,సీఐ కె.అశోక్ కుమార్,మహిళా ఎస్సై కళ్యాణి తమ సిబ్బందితో ముమ్మరంగా గాలించి,24వతేదీసాయంత్రం నిందితుడి ని అరెస్ట్ చేశారు. నిందితుడిని 25 బుధవారం ఏలూరు కోర్టులో హాజరు పరిచినఅనంతరం,కోర్టు14రోజుల రిమాండ్ విధించింది.

# బుట్టాయిగూడెం మండలంలో పొలం పిలుస్తోంది



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** మండలంలోని అచ్చియ్య పాలెం, ఖండ్రిక గూడెం గ్రామాలలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్. కె.హబీబ్ భాషా బుధవారం పర్యటించారు. ఖండ్రికగూడెం,అంతర్వేది గూడెం గ్రామాలలో ఆర్ఎస్‌కె నందు నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్. కె.హబీబ్ భాషా పాల్గొని రైతులకు 90శాతం సబ్సిడీ పై వరి విత్తనాలను ఆయన చేతుల మీదుగా అంద చేశారు. రైతులకు పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యతను పి.యం కిసాన్ అన్న దాత సుఖీ భవ కార్యక్రమాల గురించి వివరించారు. పచ్చి రొట్ట ఎరువులు వేసిన పొలాలను సందర్శించారు. ఈకార్యక్రమంలో ఏడిఏ బుజ్జిబాబు మండల వ్యవసాయాధికారిఎం.ప్రియాంక,హుస్సేన్, వంశీ,రవి, రాజు రైతులు పాల్గొన్నారు.

# పార్టీ విధేయులకు పట్టం కట్టిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ఆగిరిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడి ఎన్నిక స్థానిక పోన్నం కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా సి,ఎచ్, రామ లింగేశ్వరరావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండలానికి చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని మండల పార్టీ ఎన్నిక జరగగా, మండల తెలుగుదేశం కుటుంబ సభ్యులు అందరూ కలసి ఒకే మాటగా అందరి హర్షద్వానాలతో ఏకగ్రీవంగా నక్కనబోయిన వేణుని మండలతెలుగుదేశంపార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వేణు, మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నన్ను ఆశీర్వదించి ఇంతటి గురుతర బాధ్యతనాకు అందించిన రాష్ట్రగృహ నిర్మాణమరియుసమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కి,మరియు తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకునా ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా నన్నారు. ఈ బాధ్యతను అదృష్టంగా భావించి క్రమ శిక్షణతో కార్యకర్తలకు సేవ చేస్తానన్నారు, తెలుగుదేశం పార్టీకికూటమి ప్రభుత్వానికి క్రమ శిక్షణతో పని చేసి,ప్రజలకు అందుబాటులో ఉంటూనిరంతరంసేవ సేస్తానన్నారు,

కూటమి ప్రభుత్వంలోశాంతి, భద్రతల పటిష్టంగా ఉండడం ద్వారా ప్రజలు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవిస్తున్నారన్నారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులు చెట్టిబలిజకార్పోరేషన్‌డైరెక్టర్,రామలింగేశ్వరరావు, వాసు,ఎల్,శ్రీను ,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.